

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
గురువారం | 09 నవంబర్ 2023 | www.navatelangana.com

నేడు తమ్మినేని వీరభద్రం, ఎర్రా శ్రీకాంత్‌ల నామినేషన్

- పెవిలియన్ గ్రౌండ్‌లో భారీ సభ, హాజరుకానున్న బి.వి రాఘవులు



8లో...

రాక్షస పాలనను అంతం చేద్దాం

- కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెంలో నామినేషన్



8లో...

పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ నామినేషన్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం ఖమ్మం రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ అందజేశారు. సాయి గణేష్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి తన కుటుంబ సభ్యులతో కలిసి రెడ్డిపల్లిలోని మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ ర్యాలీతో తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఓ రాజేశ్వరికి నామినేషన్ అందజేశారు. నామినేషన్ అనంతరం కందాల మాట్లాడుతూ కొంతమంది డబ్బు మదంతో, అహంకారంతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, పాలేరు ప్రజల ఆత్మాభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని కొనాలని చూస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

మిగతా 3లో...



కామ్రేడ్స్‌లో జోష్



- పుల్లయ్య నామినేషన్ ర్యాలీకి భారీగా తరలివచ్చిన ప్రజలు
- ఉత్తేజం నింపిన బివి రాఘవులు, తమ్మినేని ఉపన్యాసాలు
- ఆకట్టుకున్న డోలు, కోయ నృత్యాలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ఎవరినో గెలిపించ డానికి మరెవరినో ఓడించడానికి ఎన్నికల్లో సీపీఐ(ఎం) పోటీ చేయడం లేదని కేవలం తెలంగాణ అసెంబ్లీలో ఎర్రజెం డాను పంపడం కోసమే భద్రాద్రి గడ్డపై తిరిగి ఎర్రజెండాను రెపరెపలాడించడం కోసమే ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీకి సిద్ధమయ్యామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చేసిన

మిగతా 3లో...

మేమంతా ఒక్కటే... గెలుపే లక్ష్యం

బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ నామినేషన్‌కు తరలిరండి

నవతెలంగాణ-కామేపల్లి

ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ నామినేషన్‌కు కామేపల్లి మండలం నుండి పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు భారీగా తరలి రావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల. హనుమంతరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంథోటి అచ్చయ్య కోరారు. గురువారం ఇల్లందులో నామినేషన్ వేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్, కేళోత్ భాస్కర్ నాయక్, కాట్రాల రాంబాబు, మూడు శ్రీనివాస్, మల్లెంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ దాఖలు

నవతెలంగాణ - బోనకల్

మధిర అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క గురువారం మధిరలో నామినేషన్ వేయనున్నట్లు టిపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు. మండల కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం ఉదయం కార్యకర్తలందరూ క్యాంప్ కార్యాలయానికి రావాలని కోరారు. క్యాంప్ కార్యాలయం నుంచి మల్లు భట్టి విక్రమార్క ర్యాలీగా బయలుదేరి నామినేషన్ వేస్తారని తెలిపారు. నామినేషన్ అనంతరం సాయంత్రం 4 గంటలకు పివిఆర్ కళ్యాణమండపం ఎదురుగా ఇందిరాగాంధీ సభా ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ ఏర్రంశెట్టి సుబ్బారావు, గూడ నరసయ్య శాస్త్రీ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన లారీ

భార్య మృతి...భర్తకు గాయాలు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ద్విచక్రవాహనాన్ని లారీ ఢీ కొట్టిన ఘటనలో భార్య మృతిచెందగా భర్తకు తీవ్రగాయాలైన సంఘటన ఏదులాపురం పంచాయతీ సింహాద్రినగర్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన దేవరశెట్టి రమా (42) అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తుంది. బుధవారం భార్యాభర్తలు ఇద్దరు ద్విచక్రవాహనంపై మహ్మదాపురం గ్రామం నుండి రుఘునాథపాలెం మండలంలోని ఓ హస్టల్లో చదువుతున్న కూతురుని చూడటానికి వెళుతున్నారు. ఖమ్మం రూరల్ మండలం బైపాస్ రోడ్డులోని సింహాద్రినగర్ వద్దకు రాగానే వెనుక నుండి అతివేగంగా వచ్చిన లారీ వారి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రమా నడుంపై నుండి లారీ టైర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. భర్తకు తీవ్రగాయాలైయ్యాయి. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అతడిని ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పాలేరులో ఆరు నామినేషన్లు దాఖలు

నవ తెలంగాణ-ఖమ్మంరూరల్



పాలేరు నియోజకవర్గానికి బుధవారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్, బహుజన సమాజ్ పార్టీ, ప్రజావాణి పార్టీలతో పాటుగా మరో ముగ్గురు స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావు, ప్రజావాణి పార్టీ అభ్యర్థి దులం వెంకటనారాయణ, స్వతంత్ర అభ్యర్థులు మారుతిబాబు కేసని, అమరగాని మల్సూర్‌గౌడ్, రామిరెడ్డి సుంకిరెడ్డి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-కామేపల్లి

జోగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్, ఫుల్ సింగ్, జర్పల రవి ఆధ్వర్యంలో కోరం కనకయ్య సమక్షంలో ఇల్లందులో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కనకయ్య గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.

ఖమ్మం: నేలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేసి పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బుధవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వంగవీటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నేలకొండపల్లి పట్టణం మాజీ ఉప సర్పంచ్ రాజపుత్ర శ్రీనివాస సింగ్, మాజీ వార్డు మెంబర్లు కైలాసపు వెంకటేశ్వర్లు, మన్నె రవి, నాయకులు మోర పుల్లయ్యలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కారేపల్లి : బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు సొసైటీ డైరక్టర్ తోటకూరి రాంబాబు బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు బిందె రమేష్ సైతం బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

- మట్టాకు తుమ్మల, సంభాని, పొంగులేటి వర్గీయుల భరోసా

నవతెలంగాణ-వేంసూరు



మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, మాలో వర్గ విభేదాలు లేవని స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం మర్లపాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తుమ్మల, సంభాని, పొంగులేటి, మట్టా వర్గాల నాయకులు సమావేశమై శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు సమిష్టిగా కృషి చేస్తామని. తెలిపారు చిన్నచిన్న మనస్పర్థలు ఉన్నా పక్కనపెట్టి ప్రచారం నిర్వహిస్తామని వేంసూరు మండలం నుండి కాంగ్రెస్ అభ్యర్థి మట్ట రాగమయికి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు బండి గురునాథరెడ్డి ఆధ్వర్యంలో కందుకూరులో నేటి నుండి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముందుగా పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, బండి గురునాథరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, వెల్ది జగన్ మోహన్ రావు, అట్లూరి సత్యనారాయణరెడ్డి, రాచూరి గంగరాజు, గన్నేని సురేష్, మామిళ్ళపల్లి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్న పసుమర్తి వర్గం

నవతెలంగాణ- కల్లూరు

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన వర్గం కార్యకర్తలతో కాంగ్రెస్‌లో పార్టీలో చేరుతున్నట్లు సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు తెలిపారు. బుధవారం వీరాంజనేయ బ్రిక్స్ ప్లాంట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలు కుటుంబాలు బిఆర్ఎస్, తెలుగుదేశంకు చెందిన వారు కాంగ్రెస్లోకి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్లో వర్గ విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని, కుటుంబంలో అన్నదమ్ముల తగాదా లాంటిదే ఈ విభేదాలని, సమయం వస్తే మేమంతా ఒకటేనని, ఏకతాటిపైకి వచ్చి పార్టీ గెలుపు కోసం పని చేస్తామని అన్నారు. తమ అభిమాన నాయకులు తుమ్మల నాగేశ్వరరావు పిలుపుమేరకు తెలుగుదేశం, బిఆర్ఎస్‌లో చేరామని తెలిపారు. ప్రస్తుత రాజకీయాల పరిస్థితుల దృష్ట్యా తుమ్మలతో పాటు సొంతగూటికి వచ్చామని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మట్టా రాగమయిని గెలిపించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిని చూసి కాదని, హస్తం గుర్తుని చూసి ఓటెయ్యాలని సూచించారు .రాష్ట్ర స్థాయి నాయకులు తుమ్మల, పొంగులేటి పిలుపుమేరకు జిల్లాలో పదికి పది సీట్లు సాధించేలా కృషి చేయాలని అన్నారు.

డాక్టర్ మట్టా ఆధ్వర్యంలో 'రేవంత్‌రెడ్డి' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ క్యాంపు కార్యాలయంలో బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా కార్యకర్తలు తరలి వచ్చారు.

కల్లూరు: పట్నంలోని సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు నివాసంలో టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, పట్టణ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భూక్య శివకుమార్, నువ్వు సత్యం బాబు, కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వీరస్వామికి నామ, సండ్ర నివాళి

నవతెలంగాణ-కల్లూరు



బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వ్యక్తిగత సహాయకులు (పి.ఏ) జి.నాగరాజు తండ్రి గోపాలం వీరస్వామి ఇటీవల వారి స్వగ్రామం కల్లూరులో మృతి చెందారు. బుధవారం దశ దిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు హాజరయ్యారు. వీరాస్వామి చిత్ర పటానికి పూల మాల వేసి నివాల్లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, రమేష్, పార్టీ నాయకులు పోలోజు సుధాకరా చారి, నామ సతీష్, ఉబ్బన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్‌మ్యాన్ అబ్దుల్ రహమాన్ బుధవారం ఉదయం మృతిచెందగా మృతదేహాన్ని సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య సందర్శించి నివాళు లర్పించారు. నివాల్లర్పించిన వారిలో ఎంపీపీ బీరవల్లి రఘు, బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE
I ADDNL. DISTRICT JUDGE
KHAMMAM
E.A. NO. 03/2023
IN
ARB E.P.NO. 147 OF 2023

BETWEEN:
M/S Cholamandalam Investment and Finance Company Ltd.
..Petitioner/DH.r
AND
Mr. Srirangam Sivarangini & another
..Respondent/JD.r

To,
1.Mr. Srirangam Sivarangini w/o. Srinivas age: 39 years, occ: Busniess, C/o. Vasavi Kiranam, H.no. 10-02-2021,Mamillagugem Khammam, 507001. R/o H.No.9-2-40, Old Club Road,Khammam., Khammam-507001
2. Sindhur Agencies, H.No. 10-02-2021, Vasavi Kiranam, Mamilla gugem, Khammam, 507001.

That the above named petitioner filed a petition praying to issue Prohibitory order by restraining you from alienating the EP schedule property.

Take notice, you are hereby directed to appear before the Honble court on **20.11.2023 at about 10.30.** A.M. in person through an Advocate without fail, failing which the matter will be decided exparte against you.

(By order of the Court)
PATIBANDLA SANJAY KUMAR
Advocate, Khammam
Cell : 9848144038

IN THE COURT OF THE
PRINCIPAL DISTRICT JUDGE,
AT KHAMMAM
I.A. No. 159 / 2023 in
I.A. No.1 / 2022 in
A.S.S.R. No. 2460 / 2022

Between:
P.S.C.Mona
... Petitioner/Appellant
AND
P. Chandrakanthamma (died) and others
...Respondents

To,
Paruvu Jhansi, D/o. Tatanaidu, Age: 53 years, Occu: house-hold, R/o H. No.5-5-130, Sambhani Nagar, Khammam City & District.
(RESPONDENT.N0.7.)

NOTICE

Take notice that in the above proceedings I.A. No.159/2023 in I.A. No.1/ 2022 in A.S.S.R. No.2460/ 2022 being filed by the Petitioner/ Appellant against you and other Respondents and the same is posted to **20-11-2023** for your appearance. As such through this notice you are hereby informed that you shall present on **20-11-2023** before the above said Court by **10:30 A.M.,** either in person or through your counsel. Otherwise the matter will be decided as ex-parte.

//By the order of the Court//
Khammam
Date: 09-11-2023
THANNERU VENKATA RAMA RAO
Advocate, Khammam.
Cell. No. 9848676343

IN THE COURT OF THE
ADDL.SR. CIVIL JUDGE COURT
:: AT KHAMMAM
EP.NO. 23 OF 2019 IN
OS.NO. 86 OF 2010

Between :
M/s. margadarsi Chit Fund Pvt., Ltd., Khammam branch, H.No.11-4-16 & 17 Sri Harsha Complex Wyra Road, Khammam, Rep by its Branch Manager and Foreman Sri P.Hanumantha Rao S/o. Suryanarayana, age:65Yrs.R/o. Khammam.
.....Decree Holder
AND
SRI P LAKSHMI NARAYANA & Others
... Judgement Debtors

TO,
Judgement Debtor No 2
Sri. Chapa Buchaiah S/o. Lalaiah, Age:47 yrs., Occ: S. G Teacher, H.No.15-1-70/1 Bhagavan Das colony, Bhadrachalam, Bhadradri Kothagudem Dist.

Whereas the above Decree Holder/Plaintiff filed the E.P. for recovery of money 1,38,950/- against you and others and whereas the above E.P.No.23 of 2019 is posted to dated. **23.11.2023** for your appearnce.

Take notice that, in default of your appearance either in person or through Council, before The Hon'ble Addl. Senior Civil Judge Court, at Khammam on the above said date at 10:30 A.M., the matter will be determined by setting you exparte.

//By the order of the Court//
G. MADHAVA RAO
ADVOCATE FOR D.HR
KHAMMAM

IN THE COURT OF THE IST
ADDL. DISTRICT COURT JUDGE
AT KHAMMAM
E P NO : 74/2019
IN
ARB NO: 216/2016

Between:
M/S Shriram City Union Finance Limited per its Yellandu Branch, Rep. by its Authorized Signatory
.....DHR
AND
PITTA SATYANARAYANA REDDY & ANOTHER
.....JDRS

JDR. NO.1)
PITTA SATYANARAYANA REDDY, S/o. MUTHA REDDY, AGE: 45 YEARS, OCC: SRI MITHRA AUTO MOBILES, MAIN ROAD KUSUMANCHI, RIO H.NO: 1-14, KISTAPURAM, MAIN ROAD, KUSUMANCHI, KHAMMAM DIST., CELL:9000308836

The above EP, Decree holder in ARB No.216/2016 has applied for the sale of schedule property you are here by informed that on 04.12.2023 has been fixed for setting the terms of the proclamation of sale.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY TO BE ATTACHED

RCC BUILDING BEARING HOUSE NO: 1-14 TO EXTENT OF 490.00 SQ. YARDS, SITUATED AT KISTAPURAM VILLAGE, KUSU MANCHI MANDAL, KHAMMAM DIST. WITHIN THE REGISTRATION DISTRICT, KHAMMAM, WITHIN THE JURISDICTION OF SUB REGISTRAR KUSUMANCHI, BOUNDED BY
EAST: PLACE OF SHETTY KASHAIAH **WEST**: G.P ROAD
NORTH:HOUSE OF PITTA CHINNA VENKATA REDDY, **SOUTH** : HOUSE OF THIRUMALA VENKATA REDDY

G.HARENDAR REDDY
Advocate,Khammam

ఒక్కరోజే 18 నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-పాల్వంచ

జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు జరుగుతున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి బుధవారం 18 నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పినపాక నుంచి రెండు నామినేషన్లు, ఇల్లందు నియోజకవర్గం నుంచి మూడు, కొత్తగూడెం నుంచి ఆరు, అశ్వరావుపేట నాలుగు, భద్రాచలం మూడు నామినేషన్లు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు స్వీకరించినట్లు ఆమె పేర్కొన్నారు. పినపాక అసెంబ్లీ నియోజకవర్గం గుగులోత్ రమేష్ - విద్యార్థుల రాజకీయ పార్టీ, కోడెం వెంకటేశ్వర్లు స్వతంత్ర అభ్యర్థి, ఇల్లందు నియోజకవర్గం గుమ్మడ అనురాధ స్వతంత్ర అభ్యర్థి, బాణోత్ మోహన్ స్వతంత్ర అభ్యర్థి, బాణోత్ వెంకట్ ప్రవీణ్ కుమార్ నాయక్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, కొత్తగూడెం నియోజకవర్గం కటుకొజ్వల నాగేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థి, కొయ్యల సరిత స్వతంత్ర అభ్యర్థి, సనప కోటేశ్వర రావు స్వతంత్ర అభ్యర్థి, తల్లాడ వెంకటేశ్వర్లు అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ పార్టీ, ఎర్రా కామేశ్వర్ బహుజన సమాజ్ పార్టీ, కూనంనేని సాంబశివరావు సీపీఐ, అజాం షేక్ స్వతంత్ర అభ్యర్థి, అశ్వారావుపేట వాసం పొల్లయ్య అబాద్ పార్టీ, పద్ధం వెంకట రమణ అలయెన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫామ్స్ పార్టీ, జారే ఆదినారాయ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఊకే రవి గోడ్వాన దండకారణ్య పార్టీ, భద్రాచలం నియోజకవర్గం కుంజా ధర్మారావు బీజేపీ, కుంజా సంతోష్ కుమార్ బీజేపీ, కారం పుల్లయ్య సీపీఐ(ఎం) నామినేషన్లు దాఖలు చేశారు.

నేడు సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్

రఘునాథపాలెం : ఈ నెల 9న ఖమ్మం అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎర్రా శ్రీకాంత్ నామినేషన్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్ నందు జరిగిన పార్టీ మండల కమిటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ఉద్యమిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించడం ద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

9 వరకు అమరవీరుల వారోత్సవాలు

నవతెలంగాణ - బోనకల్

అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా నవంబర్ 1 నుండి 9 వరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో లక్ష్మీపురం గ్రామంలో బుధవారం వారోత్సవాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, దేశ అభివృద్ధి కోసం జరిగిన పోరాటంలో అనేకమంది విప్లవకారులు అమరులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు, పి రవి, పాల్గొన్నారు.

ఖమ్మం చరిత్రలో ఇన్ని నిధులు ఎప్పుడైనా వచ్చాయా..

- 10 ఏళ్లలో ఖమ్మం స్వరూపమే మారిపోయింది

- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ



నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం చరిత్రలో ఇన్ని నిధులు ఎప్పుడైనా వచ్చాయా.., 10 ఏళ్లలో ఖమ్మం స్వరూపమే మారిపోయిందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26, 48వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం, దంపతులు కలిసి 26వ డివిజన్ చర్చ్ కాంపౌండ్‌లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం లో మరియు కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు దంపతులు కలిసి 48వ డివిజన్ సారథి నగర్ లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం లో పువ్వాడ పాల్గొని మాట్లాడుతూ.. ఖమ్మం నియోజకవర్గ చరిత్రలో ఏనాడైన మంత్రి పదవి వచ్చిందా.. ఇంత అభివృద్ధి జరిగిందా అని అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండటం వల్లే నేడు రూ.2500 కోట్ల రూపాయలు తీకురాగలిగినం అన్నారు. గడచిన 75ఏళ్లలో నగరం ఇంత అభివృద్ధి ఏ పార్టీలు కూడా చేయలేదు.. కేవలం రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసమే వాడుకున్నారని అన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వ వచ్చినంక సబ్బండ వర్గాల ప్రజల కోసం, ప్రజా అవసరాల కోసం అనేక వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. మీరంతా మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలందరిని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమనవయకర్త ఆర్‌జెసి కృష్ణ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, అమారగాని వెంకన్న, ఖామర్, పొట్ల రామనాథం, కోటేశ్వరరావు, ఎస్ .వెంకటేశ్వర్లు, గౌతమ్ బాబా, వెంకటకృష్ణ, పోట్ల శ్రీకాంత్, అసిఫ్ అహ్మద్, బండ వెంకటేష్, కన్నం ప్రసన్న కృష్ణ పాల్గొన్నారు.

ఖమ్మం త్రీటౌన్‌లో గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో మంత్రి పూజలు చేశారు.



ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- తహసీల్దార్ ఏ.రమేష్

- బొప్పారంలో ఓటు వినియోగంపై కళాజాత

నవతెలంగాణ- చింతకాని

ప్రజలంతా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అనంతుల రమేష్ పేర్కొన్నారు. బుధవారం బొప్పారం గ్రామంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశానుసారం ఓటర్లకు అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి మేడ ముత్తయ్య కళాబృందంచే కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు పంచాయతీ కార్యదర్శి శివ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు మునగాల వెంకట రత్నం, కొమ్ము రమేష్, రమణ, బంక భద్రయ్య, బాణోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్సీని సందర్శించిన రాష్ట్ర మతాశిశు సంరక్షణ బృందం

నవ తెలంగాణ -బూర్గంపాడు

మోరంపల్లి పీహెచ్‌సీని బుధవారం రాష్ట్ర మతాశిశు సంరక్షణ బృందం సందర్శించింది. గర్భిణీలకు అందుతున్నటువంటి సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల వలన మాతృ శిశుమరణాల రేటును తగ్గించవచ్చునని వారు తెలిపారు. ప్రజలు సరైన సమ యంలో గర్భిణీ నమోదు జరిగి వైద్య సేవలతో పాటుగా అంగన్వాడీ సేవలను పొందాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు డాక్టర్ అఖిల, డాక్టర్ శ్రీకీర్తి, జిల్లా పిఓ ఎంసిహెచ్ చైతన్య, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీసాహితి,డిపివో దుర్గ, పిహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ నామినేషన్

మొదటి పేజీ తరువాయి

పాలేరులో కందాళ గెలుపును ఎవరూ ఆపలేరని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, ఖమ్మంరూరల్ ఎంపీపీ బెల్లం ఉమా, జడ్పీటీసీ వర ప్రసాద్, పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కామ్రేడ్స్‌లో జోష్

మొదటి పేజీ తరువాయి

ఉపన్యాసంతో కార్యకర్తలలో నూతన ఉత్తేజం, ఉత్సాహం ఉప్పొంగి ఎన్నికల సమరంలో ఎర్రజెండా సత్తా చాటాలని కార్యకర్తలు నయా జోష్‌తో భద్రాచలం పట్టణంలో భారీగా నామినేషన్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల పొత్తులో భాగంగా భద్రాచలం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే సీటు త్యాగం చేయాల్సి వస్తుందేమోనని నిరుత్సాహంలో ఉన్న కార్యకర్తలకు భద్రాద్రి గడ్డపై ఎర్రజెండా పోటీ చేసి తీరుతుందని పొత్తులు ఎత్తులు ఉన్నా లేకున్నా భద్రాచలం ఏజెన్సీలో ఎర్రజెండా ఎప్పటికీ రెపరెపలాడుతుందని చాటి చెప్పే విధంగా ఆ పార్టీ నాయకత్వం ఎన్నికల సమర శంఖారావం మోగించారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య నామినేషన్ ర్యాలీకి పట్టణంతో పాటు దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు నుండి భారీ సంఖ్యలో ఆ పార్టీ కార్యకర్తలు తరలి వచ్చారు. మార్కెట్ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగ సభ అనంతపురం పట్టణ పురవీధుల్లో మహా ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అగ్రభాగాన పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావుతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య, మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, బండారు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, వంటి అగ్రనాయకత్వం ప్రదర్శనలు ముందు భాగంలో ఉండి నడిపించారు. పార్టీకి పట్టుకొమ్మలా ఉండే డోలు కొయ్య నృత్యాలు, గిరిజన కళావృత్యాలు, తీన్మార్ డ్యాన్స్‌లతో, కార్యకర్తలు ఉత్సాహంగా పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. చిన్న పెద్ద ఆడ మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరూ అరుణ పతాకాన్ని చేతపట్టి సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి అంటూ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎన్నికల పొత్తుల చర్చలో భాగంగా అభ్యర్థిని ప్రకటించడంలో కొంత ఆలస్యం అయినప్పటికీ అతి తక్కువ సమయంలోనే ఆ పార్టీ శక్తి వంచన లేకుండా కృషిచేసి భారీ సంఖ్యలో నామినేషన్ ర్యాలీకి కార్యకర్తను తరలించింది. ఆ పార్టీ నాయకులు ఊహించిన దాని కంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలు పార్టీ అభిమానులు తరలిరావడంతో సభ ప్రాంగణం కూడా నిండిపోయింది. వివిధ మండలాల నుండి అధిక సంఖ్యల తరలివచ్చిన కార్యకర్తలను చూసి ఆ పార్టీ నాయకులలో కూడా గెలుపు పై ధీమా రెట్టింపైంది. ఏదేమైనప్పటికీ ఈ ఎన్నికలలో మరోసారి భద్రాచలం గడ్డపై సీపీఐ(ఎం) తన సత్తా చాటేందుకు అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి.

మల్లు భట్టి విక్రమార్కుని గెలిపించాలి

కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు

నవతెలంగాణ-ముదిగొండ

మధిర ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లు భట్టి విక్రమార్కుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలో వెంకటాపురం ఆర్కే గార్డెన్స్ లో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో గుర్తు హస్తం గుర్తుపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. గురువారం మధిరలో మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ వేయనున్నట్లు నామినేషన్ కార్యక్రమానికి మండలం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, ప్రజలను అధికసంఖ్యలో తరలిరావాలని కొమ్మినేని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుగురితో సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. శాసనసభ ఎన్నికలు ముగిసే వరకు సమన్వయ కమిటీ గ్రామాల్లో పర్యవేక్షణ చేయాలని కొమ్మినేని రమేష్ బాబు చెప్పారు. ఈ సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు మధిర నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లూరి భద్రారెడ్డి, దేవరపల్లి ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

కేతినేని లక్ష్మికి సీపీఐ(ఎం) నివాళులు

నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిధిలో చిరుమర్రి గ్రామ సీపీఐ(ఎం) సానుభూతిపరాలు కేతినేని లక్ష్మి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందింది. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిఐటియు జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబా, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్, మెరుగు సత్యనారాయణ బండి పద్మ బుధవారం కేతినేని లక్ష్మీ నివాసాన్ని సందర్శించి లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,ఐద్వా జిల్లా నాయకురాళ్లు మెరుగు రమణ, ఎం బేగం,సిపిఐ(ఎం) మండల నాయకులు టీఎస్ కళ్యాణ్, నేలకొండపల్లి,కూసుమంచి సిపిఐ(ఎం) మండల కార్యదర్శులు కెవి.రామిరెడ్డి, యడవల్లి రామిరెడ్డి పాల్గొన్నారు.

జారే ఆదినారాయణ నామినేషన్

నాడు టీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ అభ్యర్థిగా...

నవతెలంగాణ-అశ్వారావుపేట

అశ్వారావుపేట నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా జారే ఆదినారాయణ బుధవారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు, సహాయ ఎన్నికల అధికారి, తహశీల్ధార్ క్రిష్ణ ప్రసాద్ లకు దాఖలు చేసారు. ఆయన వెంట పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ప్రధాన అనుచరుడు జూపల్లి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, జ్యేష్ట సత్యనారాయణ, ఎంపీటీసీ వేముల భారతి లు పాల్గొన్నారు. కాగా గిరిజన సంక్షేమ శాఖ విద్యా విభాగంలో వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగానికి 2014లో రాజీనామా చేసి టీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసారు. కానీ విజయం సాధించలేకపోయారు. నాటి నుండి పొంగులేటి అనుచరుడిగా ఆ పార్టీ లోనే నియోజక వర్గం వ్యాప్తంగా పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారు. ఈ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు శ్రీనివాసరెడ్డితో పాటూ ఈయన కాంగ్రెస్ లో చేరిపోయారు. ఈయన సీటు కోసం పొంగులేటి కృషి ఫలించడం తో ఈయనకు బి.ఫాం దక్కింది. దీంతో ఆయన బుధవారం కాంగ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేసారు.

మధిరలో ఎర్రజెండాను ఎగురవేద్దాం

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర రావు

నవతెలంగాణ-ఎర్రుపాలెం

త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో మధిర నియోజ వర్గంలో ఎర్ర జెండాను ఎగర వేయడానికి ప్ర జలు సహకరించాలని అసెంబ్లీలో ప్రజావాణిని వినిపిం చడానికి కమ్యూనిస్టు అభ్యర్థులను అసెంబ్లీకి పంపిం చాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రజలను కోరారు. మధిర మాజీ సమితి అధ్యక్షులు స్వర్గీయ కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య 9వ వర్ధంతిని మీనవోలు గ్రామంలో పార్టీ శ్రేణులు మండల పార్టీ కార్యదర్శి దివ్వల వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పుల్లయ్య విగ్రహానికి నాయకులు, కార్యకర్త లు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య ఆశయాలను కొనసాగి స్తాం, రామిశెట్టి పుల్లయ్య అమరహై అంటూ పెద్ద ఎత్తు న నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వ రరావు, సిఐటియు రాష్ట్ర సహాయక కార్యదర్శి వంగూరి రాములు, నాయకులు మేకల పుల్లయ్య,షేక్ మొహ ద్దీన్ పాల్గొన్నారు.

మధిర అసెంబ్లీ స్థానానికి నాలుగు నామినేషన్ దాఖలు

మధిర : మధిర నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి గణేష్ తెలియజేశారు. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భట్టి విక్రమార్క ఒక సెట్ నామినేషన్ పత్రాలను కాంగ్రెస్ సీనియర్ నాయకుల సూరంశెట్టి నాగభూషణం రిటర్నింగ్ అధికారికి అందించారు.

విస్తృతంగా సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నేలకొండపల్లి



పాలేరు అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం మండల వ్యాప్తంగా పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో డబ్బు, అవకాశవాద రాజకీయాలను తిప్పి కొడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న సిపిఐ(ఎం) అభ్యర్థులను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు పాలేరు, ఖమ్మం సిపిఎం అభ్యర్థులు తమ్మినేని వీరభద్రం, ఎర్ర శ్రీకాంత్ నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, రాసాల కనకయ్య, దుగ్గి వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, కట్టెకోల వెంకన్న, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, బండి రామ్మూర్తి, గాదే వెంకటేశ్వర్లు, గురజాల వెంకటేశ్వర్లు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం నామినేషన్‌కు తరలిరావాలి

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

నవతెలంగాణ-వైరాటౌన్



వైరా శాసనసభ నియోజకవర్గం నుంచి సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం నవంబర్ 10న జరిగే నామినేషన్ సభ, ప్రదర్శనకు స్వచ్ఛందంగా ప్రజలు తరలిరావాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. బుధవారం వైరా సిపిఎం కార్యాలయం బోడేపుడి వెంకటేశ్వరరావు భవనం నందు గుడిమెట్ల మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఎంను ఎన్నికల్లో ప్రజలు బలపర్చాలని పిలుపునిచ్చారు. కొనుగోలు, అమ్మకాల రాజకీయలను ప్రజలు తిరస్కరించాలని కోరారు. సమావేశంలో వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, సిపిఎం శాఖ కార్యదర్శులు మందడపు రామారావు, తోట కృష్ణవేణి, సీనియర్ నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరావు, ఎస్‌కె జమాల్, నారికొండ అమరేంద్ర, కంసాని మల్లిక, మాదినేని రజినీ, రుద్రాక్షల నర్సింహచారి, వడ్లమూడి మధు, షేక్ నాగుల్ పాషా, ముగ్గు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

భూక్యా నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయండి

సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ నందు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నవంబర్ 10వ తేదీన ఉదయం 11 గంటలకు వైరా ఎంపీడీవో ఆఫీస్ రోడ్డు వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కురుగుంట్ల శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహన్‌రావు, తోట కృష్ణవేణి, భూక్యా విజయ, మాదినేని రజినీ, మాదినేని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మద్దతు కోరిన భట్టి

నవ తెలంగాణ - బోనకల్



అసెంబ్లీ ఎన్నికలలో మధిర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వాలని మల్లు భట్టి విక్రమార్క తెలుగుదేశం నాయకులను కోరారు. బోనకల్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం టిడిపి నాయకులతో మల్లు భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ ఎన్నికలలో తనకు మద్దతు తెలపాలని బట్టి విక్రమార్క వారిని కోరారు. తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ నాయకులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, ఇరు పార్టీ నాయకులు కలిసి గ్రామాల్లో కార్యకర్తలను సమన్వయపరచుకుంటూ వెళ్లాలని సూచించారు. అనంతరం టిడిపి జిల్లా కార్యదర్శి సాదినేని హనుమంతరావు మాట్లాడుతూ సాగర్ నీరు రాక మిరప తోటలు, వరి పంట, పత్తి పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయని బట్టి విక్రమార్క దృష్టికి0 తీసుకెళ్లారు. దీంతోబట్టి స్పందిస్తూ వెంటనే నీటిపారుదల శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఏ కష్టమూ రానీయను

ముమ్మరంగా మదన్‌లాల్ ప్రచారం

నవతెలంగాణ-కారేపల్లి

తనను నమ్మిన, తాను నమ్మిన వారికి ఏ కష్టం రానీయనని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. బుధవారం కారేపల్లి మండలంలో ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌తో కలిసి ప్రచారం చేశారు. గుంపెళ్ళగూడెం నుండి ప్రారంభమైన ప్రచారం చెన్నంగులగడ్డ, పేరుపల్లి, జమాళ్లపల్లి, మల్లన్నగూడెం, రావోజీతండా, తులిశ్యాతండా, భీక్యాతండా, సూర్యతండా, సంద్రాళ్లగూడెం, అప్పాయిగూడెం, గుట్టకిందిగుంపు, భాగ్యనగర్‌తండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ నిబద్ధదతో రాజకీయాలలోకి వచ్చానని, గత ఎన్నికలలో ఓడినా మీ వెంటే ఉండి ప్రజా సేవా చేసినట్లు తెలిపారు. మీ ఆదరణ, ఆశీర్వాదం ఓటు ద్వారా ఇవ్వాలని కోరారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మాట్లాడుతూ మదన్‌లాల్‌ను గెలిపించి కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేద్దామని, మరిన్ని సంక్షేమ ఫలాలు అనుభవిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాస్, ఎంపీటీసీ జడలవసంత, ధర్మసోత్ శంకర్, దారావత్ అచ్చమ్మ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పోరాడే వారిని గెలిపించండి

- అవకాశవాద రాజకీయాలను ఎండగట్టండి
- కార్యకర్తల సమావేశంలో పోతినేని, సాయిబాబు

నవతెలంగాణ-ముదిగొండ



ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే శక్తులను గెలిపించి, అవకాశవాద రాజకీయాలను ఎండగట్టాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో సిపిఐ(ఎం) రెండవ శాఖ కార్యదర్శి ఇరుకు నాగేశ్వరరావు అధ్యక్షతన కార్యకర్తల విస్తత సమావేశం మంగళవారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు సమీకరణలపై సీపీఐ(ఎం) ఎన్నికల బరిలో పోటీ చేయాల్సిన ఆవశ్యకతను కార్యకర్తలకు ఆయన వివరించారు. ఎన్నికల బరిలో తమతో కలిసి వచ్చే లౌకికవాద శక్తులతో కలిసి పని చేస్తామన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి, ప్రజా కార్మిక పోరాటాల ద్వారా ప్రభుత్వం మెడల వంచిన పాలడుగు భాస్కర్ ను గెలిపించాలన్నారు. సిఐటియు జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబా మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకులు పాలడుగు భాస్కర్ మధిర ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారని, భాస్కర్ విజయానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, నాయకులు మందరపు వెంకన్న, పద్మ వేల్పుల భద్రయ్య, పుచ్చకాయల లక్ష్మయ్య, నెమలి సైదులు, బట్టు రాజు, మెట్టెల సతీష్ పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్ ను గెలిపించాలి

ఎర్రుపాలెం : మధిర నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా పాలడుగు భాస్కర్ పోటీ చేస్తున్నారని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిఐటియు మండల ఆర్గనైజర్ సగుర్తి సంజీవరావు తెలిపారు. మండల కేంద్రంలోని రామిశెట్టి పుల్లయ్య భవనం నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాలడుగు భాస్కర్ ఈ నెల 10న మధిరలో నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో వ్యకాస మండలాధ్యక్షుడు గామాసు జోగయ్య, వృత్తి సంఘం నాయకులు నాగులవంచ వెంకటరామయ్య, నాయకులు దూదిగం బసవయ్య, కోటి సుబ్బారెడ్డి, దూదిగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ : మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ(ఎం) మండల నాయకులు టిఎస్ కళ్యాణ్ అన్నారు. మండల పరిధిలో పెద్దమండవలో సిపిఐ(ఎం) గ్రామ విస్తృత స్థాయి సమావేశం గ్రామశాఖ కార్యదర్శి మాదారపు శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం రాత్రి జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గురువారం మధిరలో పాలడుగు భాస్కర్ నామినేషన్ వేయనున్నట్లు ఆయన చెప్పారు. నామినేషన్ సందర్భంగా జరిగే ర్యాలీ,బహిరంగసభలో గ్రామం నుండి అధికసంఖ్యలో పార్టీ కార్యకర్తలు,ప్రజలు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని టీఎస్ కళ్యాణ్ కోరారు. అనంతరం పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ గ్రామములో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు కందిమల్ల తిరుపతి,గ్రామ నాయకులు మాదారపు సత్యనారాయణ, యడ్లపల్లి నరసింహారావు, అబ్బూరి బుచ్చిబాబు, అబ్బూరి ప్రసాద్, తోటకూరి బసవయ్య, తాళ్లూరి రామనాథం, సిరికొండ సత్యంరాజు, గుత్తికొండ వెంకటేశ్వర్లు, ఎర్రగుంట్ల మైసూర్, మాదారపు రామాంజనేయులు, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని నామినేషన్‌కు తరలిరండి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



పాలేరు సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రం నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ అన్నారు. తమ్మినేని నామినేషన్ జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని తెల్దారుపల్లి, తల్లంపాడు, పొన్నెకల్లు, మద్దులపల్లి, ఎం.వెంకటాయపాలెం, ఏదులాపురం, అరేంపుల, కాచిరాజు గూడెం, ఆరెకోడు, ముత్తగూడెం, ఏదులాపురం, పల్లెగూడెం గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం నామినేషన్ కార్యక్రమానికి భారీ స్థాయిలో జన సమీకరణ చేస్తున్నట్లు ప్రసాద్ వివరించారు. అనుక్షణం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసే కమ్యూనిస్టు నాయకులను అసెంబ్లీకి పంపాలన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తమ్మినేనిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఖమ్మం నగరంలోని సిపిఎం కార్యాలయము సుందరయ్య భవనం నుంచి ర్యాలీ ప్రారంభమై ఖమ్మం కాల్వవొడ్డులోని ఖమ్మంరూరల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకల్లా సిపిఎం శ్రేణులు సుందరయ్య భవనంకు చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పి.మోహన్‌రావు, తమ్మినేని వెంకట్రావు, సిద్దినేని కోటయ్య, బత్తినేని వెంకటేశ్వరరావు, యామిని ఉపేందర్, పి.సంగయ్య, వడ్లమూడి నాగేశ్వర రావు, కోటి శ్రీనివాస్, కర్లపూడి వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు, దండ్యాల వెంకటేశ్వర్లు, మద్ది వెంకటరెడ్డి, కొండం కరుణాకర్, ఏపూరి వర కుమార్, పాపిట్ల సత్యనారాయణ, పెంట్యాల నాగేశ్వరరావు, నువ్వుల నాగేశ్వర రావు, వట్టికోట నరేష్, వల్లూరి సీతరామిరెడ్డి, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

చుట్టపు చూపుగా వచ్చే వారికి ఓట్లు వేయొద్దు

- మూడు సార్లు గెలిచి.. చేసిన అభివృద్ధి శూన్యం
- మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు



నవతెలంగాణ-ముదిగొండ

మధిర నియోజకవర్గానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి చేయకుండా, నియోజకవర్గం ప్రజలకు ఆమడదూరంలో ఉండి చుట్టపు చూపుగా వచ్చి పోయే భట్టి విక్రమార్కకు ఓట్లు వేయొద్దని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఓటర్లకు పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గ బారాస అభ్యర్థి లింగాల కమల్ రాజు మండల పరిధిలో యడవల్లి యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం బుధవారం ప్రారంభించారు. పాతలక్ష్మీపురం, మేడేపల్లి, ధనియాలగూడెం, కట్టకూరు, సీతారాంపురం, మాదాపురం, వెంకటాపురం, గోకినేపల్లి గ్రామాల్లో ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో లింగాల మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పిటిసి పసుపులేటి దుర్గవెంకట్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ప్రధానకార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్, నాయకులు మాలోజి ఉషగోవింద్, పాము సిల్వరాజు, బత్తుల వీరారెడ్డి, బత్తుల వెంకట్రావు, పచ్చా సీతారామయ్య, మేడేపల్లి గ్రామసర్పంచ్ సామినేని రమేష్ పాల్గొన్నారు.

కమల్ రాజు గెలుపు కోసం ప్రచారం

ఎర్రపాలెం : బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయం కాంక్షిస్తూ కూతురు లింగాల అభిజ్ఞ మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావుతో కలిసి ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభిజ్ఞ ఇం టింటికి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి తిరుగుతూ పార్టీ పథకాలను ప్రజలకు వివరిస్తూ తన తండ్రి కమల్ రాజ్ గుర్తు అయిన కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం క విత,స్థానిక ఎంపీటీసీ మస్తాన్వలి, కిషోర్ బాబు, సర్పం చ్ మొగిలి అప్పారావు, భాస్కర్, దేవరకొండ రవి సరో జిని తదితర నాయకులు పాల్గొన్నారు.

నవయువకుడు కారం పుల్లయ్యను గెలిపించాలి





పోతినేని సుదర్శన్

నవతెలంగాణ-భద్రాచలం/దుమ్ముగూడెం

పోడు కొట్టి సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు కల్పించే విధంగా పార్లమెంట్‌లో చట్టం తేవడం జరిగిందన్నారు. ఆనాడు యుపిఏ 2 ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న మిడియం బాబురావు, రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్ నేతృత్వంలో రూపకల్పన చేసి 2005కు ముందు పోడు కొట్టిన ప్రతి ఒక్కరికీ హక్కు పత్రాలు అందజేయాలని చట్టం తీసుకు రావడం జరిగిందన్నారు. బుధవారం భద్రాచలం అసెంబ్లీ స్థానానికి సిపిఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్య నామినేషన్ సందర్భంగా జరిగిన సభలో పోతినేని మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ భద్రాచలం అభివృద్ధి కోసం ఇస్తానన్న 100 కోట్లు 1000 కోట్లు హామీలుగానే మిగిలాయని అన్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో భద్రాచలవలంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఆనాడు అమరజీవులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు ఎమ్మెల్యేలు పని చేసిన సమయంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించుకోవడం జరిగిందన్నారు. విద్య వైద్య కోసం గిరిజన పాఠశాలలు, భద్రాచలంలో 250 పడకల ఆసుపత్రి నిర్మించుకోవడం జరిగిందన్నారు. దుమ్ముగూడెంలో సున్నంబట్టి వద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని చట్ట సభల్లో ప్రశ్నించారన్నారు. భద్రాచలం, భద్రాచల ప్రాంత గిరిజన ప్రజలంటే ముఖ్యంత్రి చంద్రశేఖర్‌రావు చిన్న చూపు చూస్తుందన్నారు. చిత్తశుద్ధి కలిగిన సీపీఐ(ఎం) తరపును ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్యను ఈ నెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

భద్రాచలం అభివృద్ధికి చిత్తశుద్దితో పని చేసింది కమ్యూనిస్టులే



భద్రాచలం అభివృద్ధి కోసం చిత్తశుద్దితో పని చేసింది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యేలుగా ఉన్న ఎంపి కవిత, ఎమ్మెల్యే పొదెం వీరయ్యలు చెప్పుకోవడానికి తప్ప అభివృద్ధి కోసం తట్టెడు మట్టి వేసిన పాపాన లేదన్నారు. భద్రాచలం పట్టణంలోని పాండవుల గుట్ట మీద రెండవ వాటర్ ట్యాంకు, మూడవ వాటర్ ట్యాంకు లు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల హయాంలో నిర్మించడం జరిగిందన్నారు. దీంతో పాటు 100 పడకలు, 250 పడకల హాస్పిటల్, డిగ్రీ, పిజీ కళాశాలలు నిర్మించడం జరిగిందన్నారు. సమస్త అభివృద్ధి సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధుల హయాంలో జరిగాయని అన్నారు.

రెట్టింపు ఉత్సాహంతో కదనరంగంలోకి రావాలి



ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. డబ్బు మదంతో పార్టీలు మారిన తెల్లం వెంకట్రావుకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన పొదెం వీరయ్య గ్రామాల సమస్యలు పట్టించుకోపోగా తమ ప్రభుత్వం వస్తుందని మంత్రిని అవుతానని అభివృద్ధి చేస్తానంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు.

డబ్బు మదంతో కలుషిత రాజకీయాలు చేస్తున్నారు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు డబ్బు మదంతో ఏజెన్సీ ప్రాంతానికి వలస నాయకులను తీసుకు వచ్చి కలుషిత రాజకీయాలు చేస్తున్నారని సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ ఆరోపించారు. దక్షిణ అయోధ్యగా ఉన్న భద్రాచలాన్ని వివక్షకు గురి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఇక్కడ పోటీ చేసే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు దళిత బందు ఇప్పిస్తామని చెప్పి దళిత బందు పేరుతో పేద దళితుల వద్ద 2 లక్షల నుండి 3 లక్షల వరకు వసూలు చేశారని వారి బండారం బయట పడుతుందన్నారు. భద్రాచలం అభివృద్ధి కోసం తనకు అవకాశం కల్పించాలని అభ్యర్థి కారం పుల్లయ్య అన్నారు. చట్ట సభల్లో ప్రజావాణి వినిపిస్తానని అన్నారు.







పోరాటాల వారధి అర్జున్

- నేడు సీపీఐ(ఎం) అభ్యర్థిగా నామినేషన్
- హాజరు కానున్న జాతీయ నాయకులు సాయిబాబు

నవతెలంగాణ-అశ్వారావుపేట



విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు - మార్కిస్టు భావజాలం అలవర్చుకున్న పిట్టల అర్జున్ సీపీఐ(ఎం) అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా నేడు (గురువారం) నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు, ఈ నియోజక వర్గం కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించే భారీ ర్యాలీ, భహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ నాయకులు పి.సాయి బాబు, జిల్లా కార్యదర్శి అన్నవరం కనకయ్య హాజరుకానున్నారు. 1994 లో పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం అయిన ఎస్‌ఎఫ్‌ఐలో చేరిన అర్జున్ వసతి గృహాల్లో సౌకర్యాలు, విద్యార్థులకు కల్పించే మౌళిక సదుపాయాలు, ఉపాధ్యాయ ఖాలీల భర్తీలు, కళాశాలల్లో మెరుగు అయిన బోధ నలపై అనేక ఆందోళనలు, హార్తాల్‌లు, నిరసనలు, సమ్మెలు చేపట్టారు. ఆ రోజుల్లో నిర్వ హించిన విద్యుత్ ఆందోళనలో 100 రోజులు పాటు నిర్వ హించిన సమ్మెలో క్రియాశీలంగా వ్యవ హరించారు. సత్తుపల్లి సమీపంలో తుంబూరులో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన కార్యక్రమంలో నిరసన తెలిపిన అర్జున్‌పై టీడీపీ కార్యకర్తలు దాడికి దిగారు. 2001 నుండి 2010 వరకు అతి చిన్న వయస్సులోనే పార్టీ దమ్మపేట మండల కార్యదర్శి బాధ్యతలు స్వీకరించి అక్కడ పార్టీ అభివృద్ధికి కృషికి సంకల్పించారు. ఈ సమయంలోనే అనేక భూ పోరాటాలు, కూలీల వేతన పెంపు ఉద్యమాలు, పంటలకు గిట్టుబాటు ధరకు నిరసన లు, గిరిజన చట్టాలు అమలుకు, తుని కి ఆకు ధర పెంపు పై ఆందోళనలు నిర్వహించారు. 2011 నుండి నేటి వరకు కార్మిక - శ్రామిక అసంఘటిత రంగా కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నారు. ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్నం భోజన కార్మికులు, గ్రామ దీపికాలు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆయిల్ ఫాం గెలలు సేకరణ(కోత) కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. కరోనా కాలంలో పార్టీ సానుభూతిపరులు, నాయకులు సహకారంతో విరాళాలు సేకరించి అనేక పేదల కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా అనేక ఆందోళనలు చేపట్టారు. ఈ నేపధ్యం పిట్టల అర్జున్ ప్రాతినిధ్యం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

- ఐదు నియోజకవర్గాల్లో ఇప్పటివరకు 52 మంది అభ్యర్థులు నామినేషన్లు
- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల

నవతెలంగాణ-పాల్వంచ



ఈ నెల 3వ తేదీ నుండి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 52 మంది అభ్యర్థులు నా మినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల బుధవారం తెలిపారు. పినపాక లో 7 గురు, ఇల్లందులో 13 మంది, కొత్తగూడెంలో 15 మంది, అశ్వారావుపేటలో 9 మంది, భద్రాచలంలో 8 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు చెప్పారు. నామినేషన్ల స్వీకరణకు రెండు రోజులు సమయం మాత్రమే మిగిలి ఉన్నందున రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో రద్దీ ఉండే అవకాశం ఉందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలతో సిద్ధంగా ఉండాలని ఆర్వోలకు సూచించారు. నామినేషన్స్ వేసేందుకు ఇంకా కేవలం రెండు రోజులు మాత్రమే అనగా 9, 10వ తేదీలు మాత్రమే ఉన్నందున నామినేషన్స్ వేసేందుకు అధిక సంఖ్యలో వస్తే ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా నామినేషన్ వేయుటలో పాటించాల్సిన నియమ నిబంధనలపై అభ్యర్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. అధిక సంఖ్యలో నామినేషన్ దాఖలు చేయడానికి అభ్యర్థులు వస్తే సీరియల్ నంబర్లుతో టోకెన్లు జారీ చేయాలని, టోకెన్లు క్రమసంఖ్య ప్రకారం నామినేషన్స్ తీసుకోవాలని చెప్పారు. నామినేషన్ తీసుకున్న తేదీ, సమయం తప్పనిసరిగా రిజిస్టర్లలో నమోదు చేయాలని చెప్పారు. నామినేషన్ వేసేందుకు ఐదుగురికి అలాగే మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉందని చెప్పారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే సమయం ఉన్నట్లు ఆమె చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి

- విజయం మనదే.. ప్రజలంతా మన వెంటే
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు

నవతెలంగాణ-పినపాక



ప్రజలంతా మన వైపే ఉన్నారని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని, అభివృద్ధి సంక్షేమాన్ని చూసి కారుకు ఓటు వేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు పిలుపునిచ్చారు. పినపాక మండలంలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ బయ్యారం, జానంపేట గ్రామపంచాయతీతో పాటు పలు గ్రామపంచాయతీలలో ఆయన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 80 కుటుంబాలు జానంపేట నుండి, 60 కుటుంబాలు బయ్యారం నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా విప్ రేగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర భాగాన నిలిపిన బిఆర్ఎస్ కు ప్రజలు మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఎన్నికలలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు జోరుగా కొనసాగుతున్నయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, షేక్ జహంగీర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసుబాబు, తదితర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణను బొందల గడ్డగా మార్చారు

- కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పినపాక



బంగారు తెలంగాణ చేస్తామని 9 సంవత్సరాలలో తెలంగాణను బొందల గడ్డగా మార్చారని, ప్రజా సంక్షేమాన్ని మరిచి కుటుంబ పాలన కొనసాగించారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పినపాక మండలంలో ఆయన పర్యటన సందర్భంగా పాండురంగాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసం భవతి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 120 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి పాయం కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన పథకాలకు కాంగ్రెస్ మరో 22 రోజుల్లో శ్రీకారం చుట్టబోతుందన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి తెలంగాణను బొందలగడ్డగా మార్చిన ఘనత కెసిఆర్ కుటుంబానిదే అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు అడవిని తలపిస్తున్నాయి తప్ప ఎవ్వరికి అందలేదని, గృహలక్ష్మీ పేరుతో ఇల్లు ఇస్తా అని చెప్పి లిస్ట్‌లో పేరులు ఇచ్చి ప్రజలని మోసం చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో అధికారంలో ఉండి గ్యాస్ సిలిండర్ 400 ఇవ్వలేదు కానీ ఎన్నికల టైంలో ఇస్తా అని చెప్పి ప్రజలని పిచ్చోళ్ళని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, తొలెం కళ్యాణి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని బందులను రాబందుల్లా దోచుకున్నారు

బీఎస్పీ అభ్యర్థి యెర్రా కామేష్

నవతెలంగాణ-సుజాతనగర్

ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు, బీసీ బంధు లాంటి ప్రభుత్వ పథకాలను రాబందుల్లా దోచుకున్న అధికార పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్ల అడగడానికి వస్తున్నారని బీఎస్పి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్ ప్రశ్నించారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గరిమెళ్ళపాడు, లక్ష్మీదేవిపల్లికోమటిపల్లి, నిమ్మలగూడెం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు బీసీ బందు పేరుతో ఎమ్మెల్యే తనయుడు చేస్తున్న అరాచకాలను విజ్ఞులైన ఓటర్లు గుర్తించి కొత్తగూడెంకు స్వచ్ఛమైన పాలన అందించే బీఎస్పీ వైపే ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుంపురి రాజు, ఆంజనేయ శర్మ, అనిల్, భానుమతి, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | నవంబర్ 09 2023 | www.navatelangana.com

డిసెంబర్ కల్లా మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి

- నాణ్యతలేకపోతే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

నవతెలంగాణ-పాల్వంచ

మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల మరమ్మత్తు పనులను డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి మినీ సమావేశపు హాలులో మన ఊరు మనబడి పనుల ప్రగతిపై విద్యా, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలను తాను తనిఖీ చేస్తానని పనుల్లో నాణ్యతలేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దే పాఠశాలలు పచ్చని చెట్లు, లాన్‌తో ఆహ్లాదకరంగా ఉండాలని చెప్పారు. మండల వారిగా పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్ పనులు నత్తనడక జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు. ఎంఈఓలు పాఠశాలలను తనిఖీ చేస్తూ పనులు పూర్తయ్యేలా ఇంజినీరింగ్ అధికారులను సమన్వయం చేసుకోవాలని కలెక్టర్



ఆదేశించారు. కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తి చేయకపోతే వారి ఒప్పందాన్ని రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి, వెంకటేశ్వరచారి, ఇంజనీరింగ్ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలి

నూరుశాతం ఓటుహక్కు వినియోగంపై పార్కులు, బస్టాండ్లు, ప్రజా రద్దీ ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఓటుహక్కు వినియోగంపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింటులో ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే రద్దీ ప్రాంతాలలో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంజినీరింగ్, వైద్య తదితర కళాశాలల్లో సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని స్వీప్ నోడల్ అధికారిని ఆదేశించారు. పోలింగ్ తక్కువ జరిగిన కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగంపై కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలని డిపిఆర్వోకు సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారి సిబ్బందికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించి అందరు ఓటు హక్కు వినియోగించాలని అవగాహన కల్పించాలని చెప్పారు. వారి వారి శాఖల పరిధిలో క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిపిఆర్ఓ శ్రీనివాస్, స్వీప్ నోడల్ అధికారి త్రినాథ్ బాబు, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, డిసిఓ వెంకటేశ్వర్లు, ఆడిట్ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, సిపిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-ములకలపల్లి

సీపీఐ(ఎం) అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పిట్టల అర్జున్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ములకలపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన, కార్మిక పోరాటాలను నడిపిస్తూ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న అర్జున్ గెలుపు ద్వారా నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అలాగే కమ్యూనిస్టుల్ని ఎన్నుకోవడం



ద్వారా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పాటుపడతారని, ప్రజల అభివృద్ధికి సహకరిస్తారని చెప్పారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే కమ్యూనిస్టులను అలాగే పిట్టల అర్జునుని గెలిపించాలని కోరారు. కమ్యూనిస్టులు గెలుపుతో అవినీతి లేని ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు వూకంటి రవికుమార్, గోపగాని లక్ష్మీ నరసయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్ల పనుల పరిశీలన

నవతెలంగాణ -బూర్గంపాడు

బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో ఈ నెల 13వ తేదీన బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల పనులను బుధవారం ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఖమ్మం జిల్లా ఎమ్మె ల్సీ తాత మధులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి దాదాపు 60 వేల మందికి పైగా సభకు హాజరై నందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. సభకు వచ్చే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఇక్కట్లు కలగ కుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద పెద్ద ఎత్తున జనాన్ని



తరలించేందుకు నాయకులు సిద్ధమవుతున్నారన్నారు. సభకు వచ్చే ప్రజానీకానికి ఎవరికి ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్గం పాడు జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత , సొసైటీ అధ్యక్షు లు బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు వల్లూరుపల్లి వంశీకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి ఏరియాలోని కార్మిక వాడ అయిన రామవరం అంబేద్కర్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సీఐటీయూ కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు కొత్తగూడెం ఏరియా జీఎం.షాలేం రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియూ) బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ మాట్లాడారు. రామవరం అంబేద్కర్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు, టాయ్ లెట్ రూమ్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ ట్రాక్ మరమత్తులు చేయాలని ఏరియా జీ.ఎం. షాలెంరాజు కోరారు. ఈ మేరకు విజయగిరి శ్రీనివాస్ కార్మికులు, ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. కార్మికుల నివాస ప్రాంతం మధ్యలో ఉన్న ఈ పార్క్‌లో ఎక్కువగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు, రిటైర్డ్ కార్మిక కుటుంబ సభ్యులు, పర్మినెంట్



కార్మికులు, యువత ఉదయం, సాయంత్రం వాకింగ్, యోగా చేస్తుంటారని తెలిపారు. ఇక్కడ సరియైన సౌకర్యాలు లేవని, సిఎస్ఆర్ నిధులతో సుదూర ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్న సింగరేణి సంస్థను చూసి సింగరేణి కుటుంబ సభ్యులుగా గర్వపడుతున్నామన్నారు. కార్మిక కుటుంబ సభ్యులు ఆరోగ్యం కాపాడుకొనుటకు, మానసిక ఉల్లాసం పెంపొందించుకొనుటకు అహ్లాదకరమైన సమయంలో ఉదయం సాయంత్రం పార్క్‌కు వచ్చి శారీరక వ్యాయామం, వాకింగ్ చేస్తుంటారని తెలియజేశారు. రామవరం ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ పార్క్ అభివృద్ధి చేయాలని ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ లైన్, టాయ్ లెట్ రూమ్, నైట్ వాచ్ మెన్ ఏర్పాటు చేయాలని కోరారు. జీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఇల్లందులో మూడు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇల్లందులో బుధవారం మూడు నామినేషన్‌లు దాఖలయ్యాయి. బానోత్ మోహన్ జి, తండ్రి పంతులు, జగత్రావుపేట, బయ్యారం మండలం. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. గుమ్మడి అనురాధ, తండ్రి నరసయ్య, టేకులగూడెం, సింగరేణి మండలం, స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానారు. వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ బానోత్ తండ్రి లక్ష్మణ్ నాయక్ గోవిందరాల కామేపల్లి మండల్ కాంగ్రెస్ ఐ పార్టీ తరపున నామినేషన్ వేశారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-జూలూరుపాడు



వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంలో ఆర్కే ఫంక్షన్‌లో బుధవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 11 వందల మంది మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్, సైటీ చైర్మెన్ లేళ్ల వెంకట్‌రెడ్డి, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఆ ధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. పార్టీల్లో చేరినవారిలో ఎంపీటీసీలు పాపకొల్లు స్వాతి, నర్సాపురం విజయ రాణి, సర్పంచులు గుల్లరేవు బోడ కైక, అన్నారుపాడు బానోతు పద్మ, సాదావత్ నరేష్, బేతలపాడు రాందాస్, వినోబానగర్ భూక్య పద్మ బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నున్న రంగారావు, శివాలయం దేవాలయ కమిటీ చైర్మన్ కొదమూరు కోటేశ్వరరావు, కొమ్మినేని పాండురంగారావు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు ధర్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పనితీ వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు గుగులోతు చంటి, మండల ఉపాధ్యక్షుడు ఎస్కే మైబు, మాజీ మండల అధ్యక్షుడు చౌడం నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, రామిశెట్టి రాంబాబు,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడుగుల నాగరాజు, తోట శీను,మదన్ లాల్ ముఖ్య అనుచరుడు రామిశెట్టి వీరయ్య, భారీ సంఖ్యలో యువకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బొర్రా రాజేశేఖర్, సీనియర్ నాయకులు ముత్తినేని రామయ్య, దుద్దుకూరి మధుసూదరావు, నర్వనేని పుల్లారావు, బొడ్డు కృష్ణయ్య మాజీ ఎంపీపీ లాలు, దుద్దుకూరు సుమంత్, కాజా రమేష్, దుద్దుకూరి నరసింహారావు, పోతురాజు నాగరాజు, కుమార్, చిట్టిబాబు బానోతు లచ్చిరామ్, లింగరావు, నరసింహారావు, ఉష్కల వెంకటేశ్వర్లు, బండారి పుల్లారావు, చింత జగన్నాథం, చిలుకూరి కష్ణయ్య, నున్న కృష్ణయ్య, గార్లపాటి నరసింహారావు, మిర్యాల వెంకన్న, మిరియాల కిరణ్, సాయిల కృష్ణయ్య, నరసింహారావు,గుంటక నరసింహారావు, భూపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలని ర్యాలీ

నవతెలంగాణ-ఇల్లందు

స్వీప్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా నోడల్ ఆఫీసర్ స్వీప్ అవేర్నెస్ ప్రోగ్రాం అధికారి ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో బుధవారం గోవింద్ సెంటర్ నుండి ఓల్డ్ బస్ డిపో ఇల్లందు టౌన్ వరకు ఓటర్లలను చైతన్య పరుచుట కోసం ర్యాలీ నిర్వహించారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిరభ్యంతరముగా ఎవరి బలవంతం లేకుండా స్వేచ్ఛగా ఏ ప్రలోభానికి లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాల్సిందిగా ఓటర్లు తెలియపరిచారు. ర్యాలీ ప్రతిజ్ఞ చేయడమ ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి కాశయ్య, మున్సిపల్ చైర్మన్ డివి.ఎంపీడీవో, సిడిపిఓ ఏపిఎం, మెప్మా ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ రెబల్‌గా నామినేషన్

- జెడ్పీటీసీ సున్నం నాగమణి

నవతెలంగాణ-ములకలపల్లి

అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరఫున రెబల్ అభ్యర్థినిగా నేడు (9వ తేదీన) మధ్యాహ్నం 2 గంటలకు నామినేషన్ వేస్తున్నానని, నాకు టికెట్ రాలేదని అభిమానులు ఆక్రోశానికి గురై నాకు తెలియకుండా వాట్సాప్ గ్రూపుల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దలపై రకరకాల పోస్టులు పెట్టారని దీనికి నన్ను క్షమించాలని ములకలపల్లి జడ్పీటీసీ సున్నం నాగమణి పేర్కొన్నారు. బుధవారం మాధారంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో 17 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేసి నాతో పాటు కష్టకాలంలో పార్టీని ముందుకు నడిపించడంలో తనకు సహకరించిన ముఖ్య కార్యకర్తలతో ఆమె ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 17 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పార్టీలో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేశానని, కార్యకర్తలకు అండగా నిలబడి పార్టీలు మారకుండా ఉన్నానని, ఆస్తులు అమ్మి... ఆరోగ్యం పాడుచేసుకుని కాంగ్రెస్ను కాపాడుకుంటూ వచ్చానని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో సున్నం నాగమణి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- సహకార సంఘం డైరెక్టర్ కొండేరు రాము

నవతెలంగాణ-పినపాక

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని సహకార సంఘం డైరెక్టర్ కొండేరు రాము అన్నారు. బుధవారం ఆయన ఉప్పాక గ్రామపంచాయతీలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులు ఏర్పడ్డాయని తెలిపారు. మరో మరో అవకాశం ఇస్తే రాష్ట్రంలోనే నియోజకవర్గంలో రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి చేసే నాయకుడికి మరో మారు పట్టం కట్టాలని, కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఆరో రోజు నాలుగు నామినేషన్‌లు

- నేటికి 9 మంది అభ్యర్థులు 10 సెట్‌లు దాఖలు

నవతెలంగాణ-అశ్వారావుపేట

అశ్వారావుపేట గిరిజన నియోజక వర్గం నెంబర్ 118 కి జరుగుతున్న సాధారణ ఎన్నికలకు ఆరో రోజు అయిన బుధవారం నాలుగు నామినేషన్ లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు తెలిపారు. వాసం పోలయ్య(ఆబాద్ పార్టీ),పద్దం వెంకట రమణ(ఎలైన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ)జారే ఆదినారాయణ(కాంగ్రెస్), ఊకే రవి(గోండ్వానా దండకారణ్య పార్టీ) తరుపున నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకు 9 మంది అభ్యర్థులు 10 నామినేషన్ సెట్‌లు దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి, స్థానిక తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

ఇల్లందు : దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఇల్లందును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, ఒక్క అవకాశం ఇవ్వాల్సిందిగా బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి బాదావత్ ప్రతాప్ కోరారు. పట్టణ కేంద్రం, సుభాష్ నగర్, బుడగ జంగాల కాలనీ, కొత్త కాలనీ, పరదేశి బస్తి, హమాలీ బస్తి, స్టేషన్ బస్తి, సత్యనారాయణపురం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లేతకుల కాంతారావు, ఇల్లందు పట్టణ నాయకులు షేక్ అల్లా బకాష్, కాళ్ల చరణ్ సందీప్, మండల నాయకులు సాయి, శేఖర్, మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | నవంబర్ 09 2023 www.navatelangana.com

సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి

- విజయం మనదే..
- ప్రజలంతా మన వెంటే
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు



నవతెలంగాణ-పినపాక

ప్రజలంతా మన వైపే ఉన్నారని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని, అభివృద్ధి సంక్షేమాన్ని చూసి కారుకు ఓటు వేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు పిలుపునిచ్చారు. పినపాక మండలంలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ బయ్యారం, జానంపేట గ్రామపంచాయతీతో పాటు పలు గ్రామపంచాయతీలలో ఆయన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 80 కుటుంబాలు జానంపేట నుండి, 60 కుటుంబాలు బయ్యారం నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా విప్ రేగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర భాగాన నిలిపిన బిఆర్ఎస్ కు ప్రజలు మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఎన్నికలలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు జోరుగా కొనసాగుతున్నయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, షేక్ జహంగీర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసుబాబు, తదితర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కొత్తగూడెం సీపీఐ కౌన్సిలర్లు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్



నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ కౌన్సిలర్లు హైద్రాబాద్‌లో బుధవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ సిద్ధాంతాలు, కెసిఆర్ ఆశయాలు నచ్చి పార్టీలోకి వచ్చే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. కొత్తగూడెం నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ తెలంగాణ రథసారథి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లుగా ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, కౌన్సిలర్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాసరెడ్డి , 1వ వార్డు కౌన్సిలర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బోయిన విజయ్‌కుమార్, 18వ వార్డు కౌన్సిలర్ పి.సత్యనారాయణ చారి, 16వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి,30వ వార్డు కౌన్సిలర్ నేరేళ్ల సమైక్య, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, ఏఐటియుసి పట్టణ కన్వీనర్ పిడుగు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వరి కోత యంత్రాన్ని సద్వినియోగించుకోవాలి

- ఐకేపీ ఏపీఎం ఎం. నాగార్జున



నవతెలంగాణ-బూర్గంపాడు

మండలంలోని రైతులు వరి కోత యంత్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని బూర్గంపాడు ఐకేపీ ఏపీఎం నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సిఇఆర్పి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్యకు వరి కోత యంత్రం మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఈ వరి కోత యంత్రంను ఈ ఖరీఫ్ సీజన్‌కు లీజ్‌కు ఇవ్వడానికి మహిళా సమాఖ్య తీర్మానించిందని తెలిపారు. వరి కోత యంత్రంను లీజ్‌కు తీసుకోవడానికి ఆసక్తి గల రైతులు శుక్రవారం 11 గంటలకు మండల మహిళా సమాఖ్య కార్యా లయంలో జరిగే సమావేశంనకు హాజరు కావాలన్నారు. లీజ్‌కు ఇవ్వడానికి అవస రమైన విధి విధానాలు,షరతులు,అద్దె అడ్వాన్స్ వివరాలు అగ్రిమెంట్ తదితర అంశాలపై చర్చించి సమా వేశానికి హాజరు అయినా రైతులతో మాట్లాడి అధిక అద్దె చెల్లించుటకు ముందుకు వచ్చిన రైతుకు లీజ్ కు ఇస్తామని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీఓ



నవతెలంగాణ-పినపాక

శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలోని పోలింగ్ కేంద్రాలను, పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలను పినపాక ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించారు. అనంతరం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ల దగ్గర టాయిలెట్స్, ప్రహరీ గోడ, కరెంట్, వాటర్, పోలింగ్ బూత్‌కు 200 మీటర్ల దూరం వరకు ముగ్గు వేయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీస్ రెవెన్యూ శాఖ సమన్వయంతో పోలీస్ బందోబస్తు ఎంత ఏర్పాటు చేయాలి అనే అంశాలు, మొదలగు ముందస్తు ఏర్పాట్లను తాసిల్దార్ వీర భద్ర ప్రసాద్, గిరిధవార్లు, పోలీసులతో చర్చించామని తెలిపారు. ఎన్నికల రోజు పోలింగ్‌కి వచ్చే పోలింగ్ అధికారులకు ఎలాంటి సమస్యలు లేకుండా, ఓటు హక్కు వినియోగించుకునే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామ పెద్దలకు, రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించామన్నారు. పోలింగ్ బూత్ల దగ్గర ఏలాంటి సమస్యలు ఉన్న ముందస్తుగా పినపాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు దృష్టిలో ఉంచి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. రాబోయే శాసనసభ ఎన్నికల సమయంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

బంగారు తెలంగాణను బొందల గడ్డగా మార్చారు



- కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పినపాక

బంగారు తెలంగాణ చేస్తామని 9 సంవత్సరాలలో తెలంగాణను బొందల గడ్డగా మార్చారని, ప్రజా సంక్షేమాన్ని మరిచి కుటుంబ పాలన కొనసాగించారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పినపాక మండలంలో ఆయన పర్యటన సందర్భంగా పాండురంగాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసం భవతి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 120 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి పాయం కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన పథకాలకు కాంగ్రెస్ మరో 22 రోజుల్లో శ్రీకారం చుట్టబోతుందన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి తెలంగాణను బొందలగడ్డగా మార్చిన ఘనత కెసిఆర్ కుటుంబానిదే అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు అడవిని తలపిస్తున్నాయి తప్ప ఎవ్వరికి అందలేదని, గృహలక్ష్మీ పేరుతో ఇల్లు ఇస్తా అని చెప్పి లిస్ట్‌లో పేరులు ఇచ్చి ప్రజలని మోసం చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో అధికారంలో ఉండి గ్యాస్ సిలిండర్ 400 ఇవ్వలేదు కానీ ఎన్నికల టైంలో ఇస్తా అని చెప్పి ప్రజలని పిచ్చోళ్ళని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, తొలెం కళ్యాణి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పథకాలు తప్ప శాశ్వత ఉపాధి కరువు

- కూతురు అనురాధను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

నవతెలంగాణ-ఇల్లందు

కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో పథకాలు తప్ప శాశ్వత ఉపాధులు కరువయ్యాయని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. స్థానిక ప్రజాపంథా కార్యాలయంలో బుధవారం ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న గుమ్మడి అనురాధ తండ్రి గుమ్మడి నరసయ్య ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గుమ్మడి మాట్లాడారు. తను ఐదు విడతలుగా ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. టిడిపి తరపున 2009లో ఊకే అబ్బాయి, 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా కోరం కనకయ్య, 2018లో హరిప్రియ గెలుపొంది ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న తన కూతురు అనురాధను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైతాంగ సమస్యలు, నియోజవర్గంలో అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా మార్కెటింగ్ అధికారి హలీమ్

నవతెలంగాణ-బూర్గంపాడు

పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మార్కెట్ అధికారి హలీమ్ అన్నారు. బుధవారం అనుశ్రీ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్లు నందు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఎటువంటి దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రేడ్- 3 కార్యదర్శి దుగ్గిరాల నిర్మల, సీసీఐ బయ్యర్ సంజయ్, జిన్నింగ్ మిల్ నిర్వా హకులు మేడగం రామాంజిరెడ్డి , రైతులు , మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో అనుమానిత వ్యక్తులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని సంగెం గ్రామ శివారులో గల చిన్నగుబ్బలమంగి వాగు ఒడ్డున గల చెడిపోపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లకు చెందిన ప్యానెల్ బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. ఇట్టి విషయమై పెద్దనల్లబల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు బుధవారం ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న ఎస్సై కేశవరావు తెలిపారు.

మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం స్థానిక రూప స్కూల్‌లో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీ మాట్లాడుతూ మన గ్రామీణ ప్రాంత మహిళలకు కోసం ప్రత్యేకంగా ఈ క్యాన్సర్ పరీక్షలు చేస్తే బాగుంటుంది అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 200 మంది మహిళలకు హైదరాబాద్ నుంచి వచ్చిన డాక్టర్స్ బృందం, అన్ని టెస్ట్ తో కూడిన బస్‌లో మేమోగ్రఫి,కాల్పోస్కోపి పరీక్షలు నిర్వహించామన్నారు. సుమారు 2 లక్షల వ్యయంతో ఈ కార్యక్రమం మా రోటరీ సభ్యులు, రోటరీ డాక్టర్స్ సహకారంతో ఈ క్యాంప్ చేయటం జరిగింది. అలాగే ఈ క్యాంప్‌కి రోటరీ డాక్టర్స్ అయిన డాక్టర్ సోమయ్య చైర్మన్‌గా, డా. రామకృష్ణ, కో.చైర్మన్‌గా వారి సూచనలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్ బ్రహ్మా రెడ్డి, కేశవ్, రఫీ, మధు, వీరయ్య, నాగేశ్వరరావు, రాజారెడ్డి కార్యదర్శి రాజశేఖర్, సాగర్, బాలాజీ, పలివెల రవికుమార్, అజీమ్, ప్రసన్న, వంద వాసు, తదితరులు పాల్గొన్నారు.

దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 మందికి అనాథలకు అన్నదానం

నవతెలంగాణ-మణుగూరు



దానధర్మా ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం జరిగిందని, 300 మంది ఆకలితో అలమటించే వారికి అన్నదాత నిర్వహించమని గంట రాధా తెలిపారు. బుధవారం పిల్లారి శెట్టి హరిబాబు డాక్టర్ సంఘమిత్ర సౌజన్యంతో అన్నదానం కార్యక్రమం విజయవంతం అయింది. పట్టణంలోని అనాధలు, పేదలు, వృద్ధులు దూరప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే పేదవారికి వివిధ ప్రయాణికులకు, వృద్ధ ఆశ్రమాలకు, బాల వెలుగు పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని గంట రాధ తెలిపారు. పినపాక నుండి అశ్వాపురం వరకు ఆకలితో అలమటించే సుమారు 300 మందికి ఆహార పొట్లాలను రాధా ఆధ్వర్యంలో పంపిణీ చేశామన్నారు. మణుగూరు పట్టణ ప్రముఖులు లయన్ పిల్లార్ శెట్టి హరిబాబు, స్ప్రింగ్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ సంఘమిత్ర, ఆర్థిక సహకారంతో పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామల, రజిని, చిరంజీవి, సంధ్య, లక్ష్మి, స్వరూప, సరోజ, నాగమణి, రమణ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నేడు తమ్మినేని వీరభద్రం, ఎర్రా శ్రీకాంత్‌ల నామినేషన్

పెవిలియన్ గ్రౌండ్‌లో భారీ సభ, హాజరుకానున్న బి.వి రాఘవులు

సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ- ఖమ్మం

పాలేరు, ఖమ్మం అసెంబ్లీల సీపీఐ(ఎం) అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రం, ఎర్రా శ్రీకాంత్‌ల నామినేషన్ కార్యక్రమం గురువారం ఉందని, పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలోని సీపీఎం అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం జరిగే పెవిలియన్ గ్రౌండ్‌ను సీపీఎం నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ఉద్యమిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించడం ద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. నామినేషన్ సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో ఉదయం 10 గంటలకు భారీ సభ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సభలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర, రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, బండారు యాకయ్య, ఎస్.నవీన్‌రెడ్డి, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) శ్రేణులు సైనికుల్లా పని చేయాలి

- సీఐటీయూ జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబు
- 10న పాలడుగు భాస్కర్ నామినేషన్ దాఖలు
- భారీగా జన సమీకరణకు నాయకులు విస్తృతంగా ప్రచారం

నవతెలంగాణ - బోనకల్

ఎన్నికల యుద్ధంలో సీపీఐ(ఎం) శ్రేణులు సైనికులా పనిచేసి మధిర నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ ను గెలిపించాలని సిఐటియు జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబా కోరారు. సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఈనెల 10న మధిరలో తమ నామినేషన్ దాఖలు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించేందుకు మండల పరిధిలోనే చిరునోముల, ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం, మోటమర్రి, రావినూతల, నారాయణపురం, చిన్న బీరవల్లి, పెద్ద బీరవల్లి, లక్ష్మీపురం గ్రామాలలో మందడపు సాయిబాబు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన జనరల్ బాడీ సమావేశాలలో సాయిబాబు, పొన్నం మాట్లాడుతూ నియోజకవర్గానికి అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు మూడుసార్లు ప్రాతినిధ్యం వహించి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆనాడు నియోజకవర్గ ప్రజల ప్రధాన సమస్యలన్నింటిని పరిష్కారం చేసి ప్రజా ఎమ్మెల్యే గా బోడేపూడి వెంకటేశ్వరరావు ప్రజా ఆదరణ పొందారన్నారు. బోడేపూడి స్ఫూర్తితో, ఆయన ఆశయాల సాధన కోసం పాలడుగు భాస్కర్ ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నారన్నారు. ప్రజలు ఒక్కసారి తమ కోసం పనిచేసే వారు ఎవరో అని ఆలోచించి ఓటు వేస్తే పాలడుగు భాస్కర్ విజయం ఖాయమన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మల్లు భట్టి విక్రమార్క జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్న లింగాల కమల్ రాజు నియోజక వర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. సమావేశాలలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు నిమ్మల రామారావు, కిలారి సురేష్, బండి శ్రీను, చలమల అజయ్ కుమార్, చలమల హరికిషన్ రావు, బోయినపల్లి పున్నయ్య బంధం శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాస్ రావు, దొప్ప కొరివి వీరభద్రం, పిల్లలమర్రి వెంకట అప్పారావు, షేక్ నజీర్, బోయినపల్లి కోటేశ్వరరావు, గూగులోతు పంతు, కొంగర గోపి, గండు సైదులు, దొండపాటి సత్యనారాయణ, మచ్చ గురవయ్య, చిట్టి మోదు నాగేశ్వరరావు, కేతినేని నాగేశ్వరరావు, రామన అప్పారావు, సాదినేని మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నేడు అన్ని నియోజకవర్గాలలో నామినేషన్ల కార్యక్రమం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

నవతెలంగాణ- ఖమ్మం



కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో పోట్ల నాగేశ్వరరావుతో కలసి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్‌కు బీఫామ్ అందజేశారు. ఏఐసీసీ, టిపిసిసి ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా గురువారం నామినేషన్ల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున పాల్గొని నామినేషన్ల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాంపుడి రోశయ్య, కోటరు నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, స్వర్ణ నరేందర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం...మా 'ఎజెండా'

- సత్తుపల్లి సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి
- చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం లేకుంటే ప్రభుత్వాలు దుందుడుకుగా వ్యవహరిస్తాయ్
- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మాదినేని, మన్నేపల్లి

నవతెలంగాణ-సత్తుపల్లి



ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని సత్తుపల్లి అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి స్పష్టం చేశారు. బుధవారం సత్తుపల్లిలోని ప్రజా సంఘాల భవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో భారతి మాట్లాడారు. ఈ తొమ్మిదిన్నర యేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. డిగ్రీ పట్టాలున్నా ఉపాధిలేక దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క డీఎస్సీ వేయలేని పరిస్థితి ఉందన్నారు. గ్రూపు-1 వేసి పరీక్షలు రాయించి మరీ పథకం ప్రకారంగానే రద్దు చేయించారని భారతి ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఉద్యమాలను అణచివేసేందుకు ఉపయోగించుకొనే ఒక్క పోలీసు రిక్రూట్‌మెంట్ తప్ప లక్షలాదిగా వివిధ ఖాళీగా పడివున్న పోస్టుల భర్తీపై కేసీఆర్ ప్రభుత్వానికి ఏ మాత్రం బాధ్యత లేకుండా పోయిందన్నారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేశ్, మన్నేపల్లి సుబ్బారావు కోరారు. చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం లేకుంటే ప్రభుత్వాలు ప్రజలను ఇబ్బందులు పెట్టే చట్టాలకు పదును పెడతాయన్నారు. ప్రశ్నించే గొంతుకలు లేనప్పుడే పాలకులు నిరంకుశత్వ పాలన సాగిస్తారని వారన్నారు. ప్రజలు కూడా నోటుకు ఓటుకు దూరంగా ఉండాలన్నారు. స్వచ్ఛందంగా, నిజాయితీ ఓటుహక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం వెల్లివిరుస్తుందన్నారు. వాళ్లిచ్చే డబ్బులకు ఆశపడితే ఈ ఐదేండ్లు మనల్ని బానిసలుగా చూస్తారని రమేశ్, సుబ్బారావు అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ స్థానానికి పోటీచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి గెలుపుకోసం సుత్తీ, కొడవలి నక్షత్రం గుర్తుపై అత్యధికంగా ఓట్లేసి అఖండ మెజారీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, జాజిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నుంచి మాచర్ల, కొలికపోగు నామినేషన్

సత్తుపల్లి అసెంబ్లీ స్థానానికి సీపీఐ(ఎం) పార్టీ నుంచి మాచర్ల భారతి, కొలికపోగు సర్వేశ్వరరావు బుధవారం తమ నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ వేస్తున్న అభ్యర్థి వెంట మరో నలుగురికి ఎన్నికల అధికారులు అనుమతినిచ్చారు. ఈ నలుగురిలో ఒకరు మాత్రమే అభ్యర్థి నామినేషన్‌ను బలపర్చారు. నామినేషన్ పత్రాలను పూరించే విషయంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మాదినేని రమేశ్, మన్నేపల్లి సుబ్బారావు సహకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు చలమాల విఠల్‌రావు, జాజిరి శ్రీనివాస్, రావుల రాజబాబు, సీహెచ్ బాలకృష్ణ, బండి వేలాద్రి, మాచర్ల గోపాల్, పాకలపాటి ఝాన్సీ పాల్గొన్నారు.

సత్తుపల్లిలో ఇప్పటి వరకు 12 నామినేషన్లు దాఖలు

ఇప్పటి వరకు సత్తుపల్లి అసెంబ్లీ స్థానానికి వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి 12 నామినేషన్లు దాఖలయ్యాయి. బుధవారం ఒక్కరోజే 8 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో సీపీఐ(ఎం) నుంచి మాచర్ల భారతి, కొలికపోగు సరేశ్వరరావు, కాంగ్రెస్ నుంచి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ప్రజాపంథా నుంచి బీరెల్లి లాజరు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఆకుల పాల్, జకల జనుల పార్టీ నుంచి కుక్కముడి బాల ప్రసాద్, స్వతంత్ర అభ్యర్థులుగా ఇస్నపల్లి రామారావు, మాడుగుల చిన్న కృష్ణయ్య నామినేషన్లు వేశారు.

రాక్షస పాలనను అంతం చేద్దాం : కూనంనేని

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెంలో అరాచకాలు, ఆత్మహత్యలతో కూడిన రాక్షస పాలనను అంతం చేద్దామని సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలో ప్రజాపాలన కోసం కంకి కొడవలి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం నామినేషన్ సందర్భంగా లక్ష్మీ దేవిపల్లి మార్కెట్ యార్డులో జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేదని, అధికార యంత్రాంగం చట్టబద్ధంగా పనిచేసే పరిస్థితి లేదని, ఇందుకు కారణం వనమా కుటుంబమే అని విమర్శించారు. ఇక్కడ వనమా కుటుంబం, అక్కడ కల్వకుంట్ల కుటుంబం ప్రజలను దోచుకు తింటున్నారని ఆరోపించారు. ఈ అవినీతి అరాచక పాలన అంతం కోసమే కాంగ్రెస్, సిపిఐ పోటీ చేయాలని భావించాయని దీనికి టిజేఎస్ కూడా మద్దతు పలకడం గర్వకారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ(ఎం) సైతం తనను బలపరుస్తోందని తెలిపారు.

మార్కెట్ యార్డ్ నుండి భారీ ప్రదర్శన

కూనంనేని నామినేషన్ సందర్భంగా బుధవారం కొత్తగూడెం మార్కెట్ యార్డు నుండి భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అగ్రభాగాని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పశ్య పద్మ, వాసిరెడ్డి సీతారాములు, పోటు ప్రసాద్, ఎస్‌కె.సాబీర్ పాషా, బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు దయానంద్, సిపిఎం, టిజేఎస్ పార్టీల నాయకులు జనుమాల నగేష్, మల్లెల రామనాథం, ఆళ్ల మురళీ తదితతరులు పాల్గొన్నారు.

అరాచకం, అవినీతిలేని ఖమ్మం కోసం కదంతొక్కాలి

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ- ఖమ్మం



అరాచకం, అవినీతిలేని ఖమ్మం కోసం మహిళలు కదం తొక్కాలని, ప్రస్తుతం ఖమ్మంలో పోలీస్ రాజ్యం నడుస్తుందని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం ఖమ్మంలోని 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తొలుత డివిజన్ నాయకులు తమ్మినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 300 మంది తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వికలాంగులకు, ఎస్సీలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

వికలాంగులకు, ఎస్సీలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుంపాల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో వికలాంగులు, ఎస్సీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

తుమ్మల నామినేషన్ దాఖలు

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు తరఫున కాంగ్రెస్ నేతలు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌తో పాటు 'బి' ఫామ్ సైతం సమర్పించారు. ఖమ్మం నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జావేద్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ 'ఏ' బ్లాక్ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్, పిఎసిఎస్ ప్రెసిడెంట్ ఎలగొండ స్వామి, న్యాయవాది రత్నాకర్‌రావు, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తుమ్మల తరఫున నామినేషన్ పత్రాలు సమర్పించారు.

వంద కుటుంబాలు చేరిక

రఘునాథపాలెం మండలంలోని గ్రామాలలో గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉండి రోడ్లు, తాగునీరు డ్రైనేజీ వ్యవస్థకి శంకుస్థాపన చేసి నిర్మింపజేసిన ఘనత మాదేనని మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మంలోని తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రఘునాథపాలెం మండలం గణేశ్వరం గ్రామ సర్పంచ్ గాజుల నీలిమ, గాజుల రమేష్, చింతగుర్తి గ్రామ ఎంపీటీసీ మళ్ళోత్ లక్ష్మి , మళ్ళోత్ వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు, భూక్య వెంకన్న, వార్డు నెంబర్ బాదావత్ కృష్ణ, రెండు గ్రామాలకు చెందిన 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

తుమ్మల, పొంగులేటి భారీ ఆపరేషన్..?

- బీఆర్ఎస్ అసమ్మతిని హక్కున చేర్చుకునేందుకు ప్లాన్
- మున్సిపల్ చైర్మన్ డీవీ వర్గంతో చర్చలు
- బీఆర్ఎస్‌ను వీడి రాజీనామా దిశలో చైర్మన్, ఎంపీపీ మరో నలుగురు కౌన్సిలర్లు, సర్పంచులు ఎంపీటీసీలు
- రేపు కాంగ్రెస్ తీర్థం...!

నవతెలంగాణ-ఇల్లందు

గత కొంతకాలంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పై అసమ్మతిని వ్యక్తం చేస్తున్న దమ్మాలపాటి వెంకటేశ్వరరావు వర్గాన్ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు మాజీ మంత్రి తుమ్మల, పొంగులేటి భారీ ఆపరేషన్ చేస్తున్నట్లు సమాచారం. ఒక్క అభ్యర్థి కూడా అసెంబ్లీ గేటు దాటకుండా చేస్తానని గతంలో శపదం చేశారు. దీని కనుగుణంగానే పావులు కదుపుతున్నట్టు తెలిసింది. గత ఏడాదిగా డీవీ, ఎమ్మెల్యే హరిప్రియ హర్సింగ్ తో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వరరావు యడ ముఖం పెడముఖంగా ఉంటున్నారు. 14 మంది కౌన్సిల్లర్లు ఏకమై తనపై కలెక్టర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి ఫిర్యాదులు, అవిశ్వాస తీర్మానం చేయడానికి ప్రయత్నాలు చేసి ఇబ్బందులకు గురి చేసినట్లు గుర్రుగా ఉన్నారు. తాజాగా దసరా ఉత్సవాల సందర్భంగా సైతం గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ మధ్య వర్గ విభేదాలు తరస్థాయికి చేరాయి. దీంతో తీవ్రమానస్థాపానికి గురైన చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. చైర్మన్ డీవీ మరో నలుగురు కౌన్సలర్లు, ఎంపీపీతో సహా మామిడి గుండాలలో రహస్య ప్రదేశంలో తుమ్మల, పొంగులేటి చర్చ నలుగురు ఎంపిటిసిలు, ఐదుగురు సర్పంచులతో జరిపినట్లు తెలిసింది. మరో 50 మందితో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. మున్సిపల్ చైర్మన్ డివిని వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఫోన్ అందుబాటులో లేదు. నామినేషన్ల పర్వం త్వరలో ముగియనుంది. ఎన్నికల కూడా సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ కి పెద్ద షాక్ గా భావించవచ్చు.

ఓటర్లను చైతన్యపరిచేందుకు కళాజాత బృందాలు

- పోలింగ్ శాతాన్ని పెంచేందుకే కళాబృందాలు
- జిల్లా పౌర సంబంధాల అధికారి శీలం శ్రీనివాస్

నవతెలంగాణ-కొత్తగూడెం



ఓటర్లను చైతన్యపరచేందుకు కళాజాత బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయ పరిసరాలు, సింగరేణి హెడ్ ఆఫీస్, మున్సిపల్ కార్యాలయం తదితర ప్రాంతాలాల్లో ఓటరు చైతన్య అవగాహన కళాజాత నిర్వహించినట్లు చెప్పారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల ఆదేశాల మేరకు ఓటరు చైతన్య కళాజాత నిర్వహించినట్లు చెప్పారు. 2018 సంవత్సరంలో జిల్లాలో 166 పోలింగ్ కేంద్రాలలో తక్కువ శాతం పోలింగ్ నమోదు అయినందున అట్టి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పవిత్రమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని, నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగే విధంగా ప్రతి ఒక్కరు బాద్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. ఓటు హక్కు వినియోగంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాను ఆదర్శంగా నిలపాలన్నారు. పండుగ వాతావరణంలో ఓటింగ్ వినియోగించుకోవాలని కోరారు. ఈనెల 30వ తేదీన జరుగనున్న పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని కళాకారుల బృందాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కొంపెల్లి బాల కృష్ణ, అలవాల కృపానందం, మిట్టపల్లి నరేందర్, ముత్తవరం ధనలక్ష్మి, గుగులోత్ నీల, షేక్ కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలు మార్గదర్శకాలను పాటిస్తూ విధులను నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-పాల్వంచ

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్. బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, అదనపు సీఈఓలు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ తదితర అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి డాక్టర్ వినీత్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ నామినేషన్స్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని చెప్పారు. నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రింటు, ఎలక్ట్రానిక్, కేబుల్, సిటి, సోషల్ మీడియాలో వచ్చే పెయిడ్ న్యూస్, అడ్వర్ టైజ్ మెంట్లు నిశిత పరిశీలన చేయాలని చెప్పారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అనుమతులు జారీలో ఎలాంటి జాప్యం జరుగకుండా జారీ చేయాలని చెప్పారు. అనుమతులు జారీ చేయుటపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, డిటి రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వాడల్లో రేగా ప్రచారానికి బ్రహ్మరథం

నవతెలంగాణ-మణుగూరు

ఇంటింటి ప్రచారంతో రేగా కాంతారావుకి కార్మిక వాడ నుంచి పెద్ద ఎత్తున ఆదరణ పెరుగుతుందని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఊకంటి ప్రభాకర్ రావు అన్నారు. బుధవారం ఆనాటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కెసీఆర్ దార్శనికత పాలన ద్వారా సంస్థ గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. దేశ బొగ్గు పరిశ్రమల్లో లేని అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి, నూతన హక్కులను సింగరేణి కార్మికులకు కెసీఆర్ అందించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపును కాంక్షిస్తూ పీవీ కాలనీ ఏరియాలో చేపట్టిన ఇంటిట ప్రచార కార్యక్రమం ఐదవ రోజు జోరుగా సాగిందన్నారు. రానున్న రోజుల్లో కార్మిక సంక్షేమం మరింత అభివృద్ధి చెందాలంటే కెసీఆర్ సూచించిన అభ్యర్థి రేగ కాంతారావు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి కార్మిక ఓటరు ను కలసి అయన ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవుఫ్, నాయకులు వీర భద్రయ్య, కాపా శివాజీ, ఎస్విఎస్ యన్ వర్మ, సి హెచ్ వెంకటేశ్వర రెడ్డి, బానోత్ కృష్ణ పాల్గొన్నారు.


తొలగించిన మత్స్య సొసైటీ సభ్యులను చేర్చుకోవాలని వినతి

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం గేటుకారేపల్లి పరిధిలోని మత్స్య సహకార సొసైటీలో తొలగించిన గిరిజనేతర సభ్యుల సభ్యత్వాలను పునరుద్ధించాలని ముదిరాజ్ సంఘం జిల్లాఉపాధ్యక్షులు తురక నారాయణ ఆధ్వర్యంలో మత్స్యకారాలు బుధవారం మత్స్యశాఖ ఏడీ అంజనేయ స్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏజన్సీలో గిరిజనేతర సభ్యులు ఉండకూదంటూ ఏకపక్షంగా గిరిజనేతర మత్స్యకారుల సభ్యత్వాలను తొలగించారని దీంతో వారికి జీవనాధారం కోల్పోయారని వినతిలో తెలిపారు. దీనిపై ఏడీ సానుకూలంగా స్పంధించారని, ఎన్నికల అనంతరం సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ముదిరాజ్ సంఘం నాయకులు తురక నారాయణ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సొసైటీ సభ్యులు రెడ్డిబోయిన చిన్న వెంకన్న, పిట్టల సత్యనారాయణ, కారేపల్లి, పేరుపల్లి మత్స్య సొసైటీ అధ్యక్షులు తురక సాంబయ్య, బుడిగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

త్రోబాల్ పోటీల్లో వైరా గురుకుల విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి ఆటల పోటీలలో మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల (బాలురు వైరా)లో చదువుతున్న విద్యార్థి నవదీప్ త్రో బాల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 19 న జనగామలో జరగబోవు స్టేట్ లెవెల్ (అండర్- 17) ఆటల పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థికి అంజలి ప్రిన్సిపాల్, మల్లయ్య రవి, జాహెదా, డిప్యూటీ వార్డెన్ లక్ష్మినారాయణ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లు బీసీ ద్రోహులు

- జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు వీరభద్రం

నవతెలంగాణ- ఖమ్మం

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బిసిలకు ద్రోహం చేశాయని జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం తెలిపారు. బుధవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో బిసి నాయకుల సమావేశం జరిగింది .ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల పట్ల మోడీ, కేసీఆర్ వైఖరి ఒకటే అని ఆరోపించారు. తొమ్మిదిన్నర ఏండ్లుగా అధికారంలో ఉన్న రెండు ప్రభుత్వాలు బి సి ల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించారని, దీని వల్ల దాదాపు 13,346 మంది ప్రజాప్రతినిధులు నష్ట పోయారని ఆరోపించారు. సమావేశంలో ఏఐసీసీ నాయకులు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ మీడియా కో ఆర్డినేటర్ బిఆర్ అనిల్ కుమార్, రాష్ట్ర యువజన నాయకులు మనోహర్ నాయుడు, ఖమ్మం నగర ఓబిసి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, వేంకటేశ్వర్లు, ఏపూరి మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు దాసరి బాలకృష్ణ

నవతెలంగాణ-బూర్గంపాడు

బూర్గంపాడు మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియే షన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బూర్గంపాడు ఫోటోగ్రాఫర్స్ అసో సియేషన్ మండల అధ్యక్షులుగా దాసరి బాలకృష్ణ నాలుగవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ప్రెసిడెంట్ గా దాసరి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట రమణారెడ్డి, కోశాధికారిగా మేడి శేషగిరి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్‌రెడ్డి, కోశాధికారి, బెల్లం అనిల్, గౌరవ అధ్యక్షులు మారుతీ ప్రకాష్, కన్వీనర్ పంపన రమేష్ ల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఎన్నిక కాబడిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటో గ్రాఫర్లు, మాజేటి రామకృష్ణ, భజన ప్రకాష్, నాగరాజు, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైన్ దిగుతుండగా ప్రమాదం

- ప్రయాణికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మణుగూరు

మణుగూరులో ట్రైన్ దిగుతున్న సమయంలో ఫ్లాట్ ఫామ్, ట్రైన్ కి మధ్య పడిపోయిన ప్రయాణికుడు లోకేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. భద్రాచలంకు చెందిన ప్రయాణికుడు మణుగూరులో శుభకార్యానికి వస్తున్నాడు. కొత్తగూడెం నుండి మణుగూరుకు వస్తున్న లోకేష్ ట్రైన్ దిగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. క్షతగాత్రుడికి తీవ్ర గాయాలు అయినాయి. రెండు కాళ్ళ మడమల ప్రాంతంలో విరిగిపోయాయి. క్షతగాత్రున్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ- ఖమ్మం

కూసుమంచి మండలం ధర్మతండా గ్రామపంచాయతీకి చెందిన కొందరు బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ గిరిజన సంఘం మండల కార్యదర్శి దరావత్ సురబీ నాయక్, వడ్డియా నాగేశ్వరరావు, జర్పుల రాజా పలు కుటుంబాలకు చెందిన వారు క్లస్టర్ ఇంచార్జ్ పెంద్ర అంజయ్య, కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ సర్పంచ్ గుండా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరగా మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు కళావతి, రామోజీ, సుమన్, సురేష్, నాగేశ్వరరావు, జర్పుల మదిన్, చందు తదితరులు పాల్గొన్నారు.

హిందుస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో గల సెయింట్ విన్సెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు బుధవారం ప్రారంభించారు. సామాజిక సేవా, మానవత్వ విలువలు పెంపొందించే హిందుస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని విన్సెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ జానెట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందుస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జి ల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ కోట రాకేష్, మస్టార్ కె.రమేష్, పిఇటి రవి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ స్వప్నాల బాటలో సాగుదాం

నవతెలంగాణ-ములకలపల్లి

ములకలపల్లి మండలంలో రాచన్నగూడెం పంచాయతీలోని కొత్తజిన్నెలగూడెంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల నాయకులు పద్దం లక్ష్మణరావు, స్థానిక ఎంపిటీసి మడకం విజయలు మాట్లాడారు. భారత విప్లవ ఉద్యమంలో సమసమాజ స్థాపన కోసం పోరాడి అమరులైన ఎందరో అమరవీరులు భూమి కోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం కార్మిక వర్గ హక్కుల కోసం ఈ దేశ విముక్తి కోసం ఎన్నో వందల మంది ప్రాణార్పణాలు చేశారు. ఆ అమరుల ఆశయ సాధనకై మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్దం రాఘవులు, పొడియం కిరణ్ కుమార్, సోయం అఖిల్, పొట్టా ప్రసాద్, మడకం రమేష్, ప్రభాకర్, కృష్ణ చలమయ్య, సుభద్ర, పద్మ, వెంకటమ్మ, మడివి శివ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమం కోసం ప్రాణాలు వదిలిన అమరుడు వినోద్‌రావు

ఇల్లందు : పాతిక సంవత్సరాల క్రితం టేకులపల్లి మండలంలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తుండగా ఆనాడు కొన్ని ప్రజా వ్యతిరేక పార్టీలు అయినను కాపు కాసి కిరాతకంగా హత్య చేశారని, పార్టీ కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన మార్క్సిస్ట్ యోధుడు వినోద్‌రావుని పార్టీ మండల నాయకులు ఆలేటి కిరణ్ కుమార్, మన్నెం. మోహన్ రావు, కూకట్ల శంకర్ అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం వినోదరావు రవి కుమార్ 25 వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం. వీరయ్య శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, మధు పాల్గొన్నారు.